తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
15 మే 2026
పేజీలు : 8

# ఆర్ అండ్ బీ శాఖ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పనుల అమలులో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
- టెండర్ దశలో ఉన్న పనులను త్వరితగతిన ఖరారు చేయాలి
- ఐడీఓసీలో ఆర్ & బీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :** జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న రహదారులు,భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని తెలిపారు.టెండర్ దశలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల ఖరారులో జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.సింగరేణి అవసరాల కోసం భూసేకరణ జరుగుతున్న కొన్ని గ్రామాల్లో అవసరం లేని రహదారి విస్తరణ పనులను ప్రోత్సహించవద్దని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను నిర్దేశిత 9 నెలల గడువులో పూర్తి చేయాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారుల మరమ్మతు పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని తెలిపారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లులు, భూసేకరణ, విద్యుత్ లైన్ మార్పిడి వంటి సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరగా పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వారంవారీగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ & బీ ఈఈ భావ్ సింగ్, సీపీఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి

- రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్‌కు రైతులు దరఖాస్తు చేసుకోవాలి
- రైతులకు ఉచితంగా సారవంతమైన చెరువు మట్టి అందజేత
- చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువుల లోని సారవంతమైన చెరువు మట్టిని తమ వ్యవసాయ భూములకు తరలించేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నీరు లేని చెరువుల నుంచి చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలించుకోవడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులో రైతు వివరాలు,భూమి విస్తీర్ణం, పీపీబీ వివరాలు, రవాణా వాహనం వివరాలు, వాహన నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.సంబంధిత తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని, అనంతరం రైతులు చెరువుల నుంచి చెరువు మట్టిని తరలించుకోవచ్చని కలెక్టర్ వివరించారు.రైతులకు ఈ సారవంతమైన చెరువు మట్టిని పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు.చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి, కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## విహెచ్ కు అభినందనలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ కురువృద్ధుడు వి. హన్మంతరావు గురువారం ప్రభుత్వ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు తో తన అనుబంధాన్ని గుర్తుచేసుకుని వి.హెచ్ భావోద్వేగానికి లోనయ్యారు.

## ఏం చేసుకుంటారో, చేసుకోండి : వడ్లు దించం



11లో

## పంట మార్పిడి పై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలి

- ఫామ్ ఆయిల్ సాగు చేయాలి- యూరియా తక్కువ వాడాలి. మొక్కజొన్న పంట సాగు పెంచాలి- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,మే 14(జనంసాక్షి) :** రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి అధిక దిగుబడులు పొందాలని, మొక్కజొన్న సాగు పెంచేందుకు కృషి చేయాలని, ఆయిల్ ఫామ్ సాగుపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, యూరియాను వీలైనంత వాడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయరామరావు అన్నారు. గురువారం మండలంలోని మియాపూర్ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విజయ రమణారావు మాట్లాడుతూ, రైతులకు మేలు చేసిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రైతులకు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తాను ఎమ్మెల్యేగా లేకపోతే రైతుల పంటలను కటింగ్ ల పేరుతో దోచుకునే వారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సర్పంచ్లు మేకల పోచం యాదవ్, కోదాటి సాయికిరణ్, గుండేటి దేవేందర్,ఏవో పైడితల్లి, చిలుక సతీష్, సుధాకర్ రెడ్డి, ఫకీర్ యాదవ్,ఉపసర్పంచ్ పూరెల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి:జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 14 (జనంసాక్షి);** జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇట్టి సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు,ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# త్వరితగతిన ధాన్యం తరలించాలి

## కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**గంభీరావుపేట, మే 14 (జనం సాక్షి);**
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రం, మండలంలోని మల్లారెడ్డిపేట, ముస్తాఫానగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్, కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి.. ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. పరిశీలనలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డి, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ లో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు

**సైదాపూర్ మే 14 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న - సంతోష్, మాజీ జడ్పిటిసి గుండారపు శోభ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూతురు విద్యాన్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరి, వెల్ది రాజు,ఎఎంసి డైరెక్టర్ తాళ్లపెల్లి వెంకటేశం,దాసరి సందీప్,ఓడ్నాల వెంకటేష్,నీర్ల వెంకట్రాజం పురం శ్రీనివాస్,దొంత సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ మేదరి శ్రీరాఘన్,మాడెపు రాహుల్,తదితరులు పాల్గొన్నారు..





## గోవధ,అక్రమ గో రవాణ అరికట్టాలని ఎస్పీకి వినతిపత్రం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 14 (జనంసాక్షి)**
ముక్కోటి దేవతల స్వరూపమైన గోమాతను రక్షించాలని, హిందువుల మనోభావాలను గౌరవించాలని కోరుతూ గురువారం విశ్వహిందూ పరిషత్ నాయకులు జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా గోవులు,కోడెల రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. గోవధ నివారణకు కఠిన చర్యలు తీసుకుని హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ఉన్న వేములవాడ ప్రాంతంలో కళ్యాణి బిర్యానీ సెంటర్లు మరియు గోవద సెంటర్లను తొలగించి కోట్లాది మంది హిందువుల విశ్వాసాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు,నాగుల రాము గౌడ్,శ్రీనివాస్, లక్ష్మన్,మహేష్, కమలాకర్, గోపి, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బొడ్డు సునీల్

**గన్నేరువరం, మే 14 (జనంసాక్షి):**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఉత్తర్వులు జారీ చేశారు. గన్నేరువరం మండల అధ్యక్షుడిగా బొడ్డు సునీల్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బొడ్డు సునీల్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న “ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు”

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్

**కరీంనగర్ బ్యూరో, మే 14 (జనంసాక్షి) :**



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవం నేడు (శుక్రవారం రోజు) కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, యువతలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించడం, గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ఆధునిక సౌకర్యాలతో విద్యా వాతావరణాన్ని అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పఠన అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రత్యేక సదస్సులు, డిజిటల్ లైబ్రరీ సేవల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రంథాలయ సేవలను మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్య పేదల భవిష్యత్తును, రాష్ట్ర భవిష్యత్తును మార్చగల శక్తి అని పేర్కొంటూ ప్రజలు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. సత్తు మల్లేష్ కోరారు.

## పంది మడుగు గ్రామంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

**సిరికొండ మే 14(జనంసాక్షి)**



సిరికొండ మండలం పంది మడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు జెయల్ జి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, వారి సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గౌరవ పెద్దపల్లి డిసిపి శ్రీ భూక్యా రామ్ రెడ్డి నాయక్ ఐ పి యస్ గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె. గోవిందు ఎఖీూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ మాలోత్ గోవింద్ నాయక్, వార్డ్ మెంబర్ ఆశిష్, దేశాయ్, మాలోత్ రాములు, మాజీ సర్పంచ్ బాధావత్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ రవి, గ్రామ ఎఆఅ సభ్యులు, గ్రామ యువత మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏఒఉ సేవా ట్రస్ట్ అధ్యక్షులు జె. గోవిందు ఎఖీూ మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందుండాలని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, విద్య, ఉపాధి మరియు సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను నిర్మూలించేందుకు యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. గౌరవ డిసిపి శ్రీ భూక్యా రామ్ రెడ్డి నాయక్ ఎఖూ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. అలాగేఎండాకాలంలో శరీరానికి తగినంత నీరు అవసరం. ఆక్సిజన్‌తో కూడిన కుండ నీళు త్రాగడం వల్ల శరీరానికి చల్లదనం లభించడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. అందుకే సహజమైన కుండ నీళ్లు త్రాగే అలవాటు పెంచుకోవాలి.
అలాగే శ్రీ ధూమ నాయక్ సేవా ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి విజయ రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల సేవే పరమోన్నత ధర్మమని పేర్కొన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చలివేంద్రాల ఏర్పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు ఏఒఉ సేవా ట్రస్ట్ సహాయం తీసుకొని మరెన్నో సేవలు కొనసాగిస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చలివేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.



# పొద్దుతిరుగుడు పంటను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ధర్నా

◆ రోడ్డుపైన వంట వార్పు ◆ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిఎం చొర్వతో తాత్కాలిక విరమణ

**ఇల్లంతకుంట మే 14(జనంసాక్షి )**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలంలో గురువారం వంతడుపుల-కరీంనగర్ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ఇల్లంతకుంట వివేకానంద విగ్రహం వద్ద వంటవార్పు చేపట్టారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మార్కెట్లో పొద్దు తిరుగుడు పంట పోసి నెలరోజులు గడుస్తున్న ఇంతవరకు కొనుగోలు చేయాక పోవడంతో కేంద్రం వాటా కొనుగోలు అయ్యిపోయిందని, రాష్ట్ర వాటా కొనుగోలు మాత్రమే మిగిలిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కిలో కూడా కొనుగోలు చేయలేదని, పొద్దుతిరుగుడు పంటను వెంటనే కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చి హామీ ఇచ్చేవరకు ఆందోళన నిర్వహిస్తామన్నారు పేర్కొన్నారు. వంట వార్పు కార్యక్రమం వద్దకు చేరుకున్న ఎమ్మార్వో రైతలకు ఎంత నచ్చజెప్పిన వారు ధర్నా విరమించలేదు. ఉమ్మడి కరీంనగర్ మార్క్ పేడ్ అధికారి హబీబ్ రైతులతో మాట్లాడి పొద్దుతిరుగుడు



కొనుగోలు అయ్యేటట్టు చూస్తాని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో మండల రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



గోదావరిఖని, జనంసాక్షి: ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నగర మేయర్ మహంకాళి స్వామి నేతృత్వంలో నిర్వహించిన 'డివిజన్ బాట' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. మార్కండేయ కాలనీలో చాలా రోజులుగా ప్రధాన మంచినీటి పైప్‌లైన్ లీకేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో స్థానిక ప్రజలు 50వ డివిజన్ కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఈ సమస్యను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,నగర మేయర్ మహంకాళి స్వామి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మున్సిపల్ నీటి విభాగం అధికారులు, సిబ్బంది బుధవారం ఉదయం నుంచే మరమ్మత్తు పనులను ప్రారంభించి గురువారం తెల్లవారుజాము వరకు నిరంతరంగా పనిచేసి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర మంచినీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవడంతో, ఈరోజు ఉదయం పని జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమస్య పరిష్కారానికి కృషి చేసిన నీటి విభాగం సిబ్బందిని, డివిజన్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ, సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన నగర మేయర్ మహంకాళి స్వామి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

### రెండు లక్షలతో అండర్ డ్రైనేజీ కి శంకుస్థాపన

ఎలిగేడు,మే 14(జనంసాక్షి) : ఎలిగేడు గ్రామం పదో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ గ్రామపంచాయతీ నిధుల నుండి రెండు లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పల్లె కార్తీక్ ముంజంపల్లి రాకేష్,న్యాతరీ పోచాలు, నరేందర్,బండ రమేష్,మధు శ్రీధర్,సాయి, నరేందర్,నాయకులు తిరుపతి,సుమన్ ,వెంకటేష్,గుండా తిరుపతి,అశోక్,లచ్చన్న ,సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలు, రైస్‌మిల్లుల పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ఎల్లారెడ్డిపేట, మే 14, (జనంసాక్షి) : కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం లారీలను వెంట వెంటనే అన్‌లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని నిర్వాహకులకు సూచించారు.





### ఉపాధి హామీ కూలీలకు టవల్స్ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

సుల్తానాబాద్,మే 14(జనంసాక్షి) : విపరీతమైన ఎండలు దంచి కొట్టుతుండడంతో, ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు భూపతిపూర్ గ్రామ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య. గురువారం ఉపాధి హామీ కూలీలకు టవల్స్ తో పాటు మజ్జిగ ప్యాకెట్లను అందించి, తగు సూచనలు చేశారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు టవల్స్ తలకు చుట్టుకోవాలని, ఎప్పటికప్పుడు మంచినీటిని తీసుకోవాలని, అవసరం అయితే ఓఆర్ఎస్ ప్యాకెట్లను మంచినీళ్లలో కలిపి తీసుకోవాలని, మజ్జిగ ప్యాకెట్లను త్రాగాలని ఉపాధి హామీ కూలీలను,కోరారు. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య తదితరులు ఉన్నారు.

### పేరెంట్స్ సమావేశం



ఎలిగేడు,మే 14(జనంసాక్షి) : ఎలిగేడు,గ్రామంలో ప్రజా పాలన పల్లె ప్రణాళికలో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి, తదనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్,ఉప సర్పంచ్ జెడ్ పి హెచ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రావు ,గ్రామ కార్యదర్శి అంజలి ,వార్డ్ సభ్యులు పల్లె కార్తి ,ముంజపల్లి రాకేష్ ,బుర్ర శ్రీనివాస్ ,పి ఎస్ సి చైర్మన్ రాధిక ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ప్రతిభ విద్యార్థులకు ఘన సన్మానం

ఎలిగేడు,మే 14(జనంసాక్షి) : మండలంలోని ఎలిగేడు గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో చదువుతున్నటువంటి ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించిన మొదటి స్థానంలో తాటికొండ కీర్తన 512, రెండవ స్థానంలో భోగి వెంకట తేజ 485 ,మూడవ స్థానంలో సిహెచ్ కృష్ణ 481 ,నాలుగవ స్థానాలలో అశ్విన్ తేజ 481 ,నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎలిగేడు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఉత్తమమైన ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సత్కరిస్తూ అభినందనలు తెలిపారు. ఇంతటి ఫలితాలను సాధించడానికి విష్ చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఉపసర్పంచ్ నరేష్ వార్డ్ సభ్యులు కార్యదర్శి అంజలి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో..

# సింగరేణి రెస్క్యూ టీం ఘన విజయం

### - అభినందించిన ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్..



గోదావరిఖని, జనంసాక్షి: అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి రెస్క్యూ టీమ్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా సభ్యులకు సింగరేణి ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్, జీఎం (రెస్క్యూ) శ్రీనివాస్‌రెడ్డి గురువారం అభినందించారు. సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం లలిత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జాంబియా దేశంలో ఏప్రిల్ 25 నుండి మే 5 వరకు నిర్వహించిన 14వ అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి సంస్థ అద్భుత ప్రతిభ కనబరిచిందన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలుగు ఖ్యాతిని చాటిచెప్పిందన్నారు. 9 దేశాల నుండి సుమారు 22 జట్లు పాల్గొన్న ఈ పోటీలలో సింగరేణి జట్టు అత్యంత కీలకమైన విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు.

**అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియోలో అగ్రస్థానం:**

ఈ పోటీలను మొత్తం 6 విభాగాలుగా నిర్వహించారు. ఇందులో అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియో, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్, రెస్క్యూ స్కిల్స్, రోప్ రెస్క్యూ వంటి కఠినమైన పరీక్షలు ఉన్నాయన్నారు. అన్ని దేశాల జట్లతో పోరాడి, అండర్ గ్రౌండ్ రెస్క్యూ సినారియో విభాగంలో సింగరేణి జట్టు ప్రథమ స్థానంలో నిల్వడం గర్వకారణమన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో సింగరేణి 5వ స్థానాన్ని పొందినప్పటికీ, గనుల రక్షణలో అత్యంత కీలకమైన అండర్ గ్రౌండ్ విభాగంలో మొదటి స్థానాన్ని దక్కించుకోవడం సింగరేణి చరిత్రలో ఇది మొదటిసారి.

**భారతదేశం నుండి ప్రాతినిధ్యం:**

భారతదేశం నుండి మొత్తం నాలుగు జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయన్నారు. అందులో సింగరేణి నుండి ఒక జట్టు, కోల్ ఇండియా నుండి ఒక జట్టు, మాంగనీస్ ఓర్ ఇండియా నుండి ఒక మహిళా,ఒక పురుషుల టీమ్ పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి.

**విజేతల వివరాలు:**

సూపరింటెండెంట్, మైన్స్ రెస్క్యూ సర్వీసెస్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో పాల్గొన్న సింగరేణి రెస్క్యూ బృందం సభ్యులు ప్రమోద్ (కెప్టెన్), సీనియర్ అండర్ మేనేజర్, కేటీకే 5వ ఇంక్లయిన్,నితిన్ కుమార్, సీనియర్ అండర్ మేనేజర్,జీడీకే. 2వ ఇంక్లయిన్,ఆర్. శ్రీకాంత్, ఫోర్‌మెన్, రామగుండం రెస్క్యూ స్టేషన్, ఆబాల శ్యామ్, జేడీకే. 11వ ఇంక్లయిన్, భానుప్రసాద్, ఓఎం ఎంఆర్ఎస్, భూపాలపల్లి, రాకేష్‌కుమార్, జేఎంఈటీ ఎంఆర్ఎస్, భూపాలపల్లి,సాయికృష్ణ, సీనియర్ మైనింగ్ సర్దార్, ఎంఆర్ఎస్ ఎం.ఎం,ఈ పోటీలకు మరో ప్రత్యేకత సింగరేణి నుండి ఇద్దరు అధికారులు అంతర్జాతీయ జడ్జిలుగా వ్యవహరించారు. వివిధ దేశాల జట్ల ప్రదర్శనను నిష్పక్షపాతంగా అంచనా వేయడంలో వీరు కీలక పాత్ర పోషించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో గనుల రక్షణ విభాగంలో సింగరేణికి దక్కిన ఈ గౌరవం పట్ల సంస్థ యాజమాన్యం,కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్, ఏజియం (ఈ అండ్ యం) రాంమోహనరావు, డాక్టర్ రాజేశ్వర్‌రావు,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సేతు పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలి

- సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలతో భాగస్వామ్యానికి చర్యలు తీసుకోవాలి
- ఐటీఐల ఆధునీకరణతో యువతకు సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించాలి
- పీఎం సేతు పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :**
పీఎం సేతు (పీఎం సేటు) పథకాన్ని పెద్దపల్లి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.పీఎం సేతు (పీఎం సేటు) పథకం అమలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 1000 ఐటీఐలను ఆధునీకరించేందుకు పీఎం సేతు (పీఎం సేటు) పథకం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు.ఈ పథకం క్రింద 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 33 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం 17 శాతం నిధులు పరిశ్రమలు భరించి ఐటిఐ క్లస్టర్లను ఆధునికరిస్తూ ప్రస్తుత అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.వచ్చే ఐదు సంవత్సరాల్లో పెద్దపల్లి క్లస్టర్ పరిధిలో ఐటీఐల మౌలిక వసతుల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. అదనంగా పారిశ్రామిక భాగస్వాములు కూడా సుమారు రూ.40 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పీఎం సేతు అమలుకు హైదరాబాద్, ఓల్డ్ సిటీ, పటాన్‌చెరు, మేడ్చల్, సంగారెడ్డి,పెద్దపల్లి ప్రాంతాలను క్లస్టర్లుగా గుర్తించారని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలతో అనుసంధానం చేసి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.పెద్దపల్లి జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు సింగరేణి కాల్లిరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్), ఎన్టీపీసీ లిమిటెడ్ సంస్థలతో భాగస్వామ్యం కోసం చర్చలు జరుపుతున్నామని అన్నారు.సింగరేణి ఎన్టీపీసీ అధికారులు వారి సంస్థల హెడ్ ఆఫీసులతో చర్చించి అవసరమైన అనుమతులు, నిధుల మంజూరు పొందాలని కోరారు.ఈ పథకం అమలులో భాగంగా ఏర్పాటు చేసే ప్రత్యేక ప్రయోజన వాహకం (ఎస్ పి వి) ద్వారా నిధుల వినియోగం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి సంవత్సరం సుమారు రూ.5 కోట్ల చొప్పున సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు (సిఎస్ఆర్) కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల కింద వ్యయం చేసే అవకాశముందని పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న పెద్ద పరిశ్రమల సహకారంతో స్థానిక యువతకు ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు, సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. యువత నైపుణ్యాభివృద్ధి కోసం ఐటీఐల ఆధునీకరణ అత్యవసరమని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు నిర్వహణలో పరిశ్రమల ప్రతినిధులు కూడా భాగస్వాములుగా ఉండే విధంగా ప్రత్యేక ప్రయోజన వాహకం (ఎస్ పి వి) వ్యవహరిస్తుందని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, సింగరేణి సంస్థలు, ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3 ,ఎన్టీపీసీ సంస్థల అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రోగులు, వారి బంధువులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- రేడియాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ సేవలను మరింత మెరుగుపర్చాలి
- ఐడీఓసీలో జిల్లా ఆసుపత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :**
జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఆసుపత్రికి సంబంధించిన అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు.వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది కూడా రోగులు, వారి కుటుంబ సభ్యులతో సౌమ్యంగా, మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రోగులతో వ్యవహరించే విధానంపై నర్సులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో రేడియాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ ఓపి సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రోగుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఫిజియోథెరపీ సేవల నాణ్యత ఏమాత్రం తగ్గకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం శుభ్రంగా ఉంచాలని, రోగుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అవసరమైతే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారు.రోగులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ఆర్ ఎం ఓ విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరికొనుగోలు కేంద్రాల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, మే 14, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర, హరిదాస్‌నగర్, వెంకటపూర్, రాగట్లపల్లి గ్రామాలలో గురువారం సిపిఐ నాయకులు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్ర ఎండలో రైతులు నానా ఇబ్బదులు పడుతున్నారని, ఇంతవరకు రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఒక్క రూపాయి కూడా చెల్లింపులు జరగలేదన్నారు. కాంటా వేయడం, ఎగుమతి చేయడం, పెనుభారంగా మారిన వేళ లోడింగ్ కోసం 50 కేజీల బస్తాకు రూ. 50 నుండి 75 వరకు వాహనాలు యజమానులు వసూలు చేస్తున్నారన్నారు. రోజుల తరబడి దిగుమతి కాకపోవడం వల్ల ఈ విధంగా వసూలు చేయాల్సి వస్తుందని లారీల యజమానులు అంటున్నారన్నారు. దిగుమతి తర్వాత తూకపట్టిల పంపిణిలోను తీవ్ర జాప్యం జరుగుతుంది. ముఖ్యంగా కౌలు రైతుల ఇబ్బందులు వర్ణణాతీతం అన్నారు. అన్‌లైన్ ప్రక్రియ సాగకపోవడంతో కనీస సౌకర్యాలు లేక రైతులు సొమ్మసిల్లి పోతున్నారన్నారు. వరి నిల్వలకు సంబందిత గోడౌన్లు లేకపోవడంతో జిల్లాలో దిగుబడి కొనుగోలు, తరలింపు, గోడౌన్లకు సంబంధించిన సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని దీనితో పాటు గోనెసంచులు, హమాలీలు, వాహనాల సమస్య కూడా తీవ్రం కావడంతో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కొనుగోలు చేసేవారు లేక రెండు నెలలుగా రైతంగం అరిగోస పడుతున్నారు. ఈ ఏడాది యాసంగిలో సాగు ధాన్యం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రణాళిక లేని వ్యవహార శైలి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. రకరకాల విధానాలతో కొర్రీలు పెడుతున్నారు. ముఖ్యంగా మక్కల విషయంలో ఆన్‌లైన్ పద్ధతిని తీసుకురావడంతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సర్వర్ పనిచేయకపోవడం,కౌలు రైతుల విషయంలో నమోదు ప్రక్రియ జరుగడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుంటి వేణు, మీసం లక్ష్మన్, అంజన్న, బాలరాజు, శంకర్, ఆనంద్ పాల్గొన్నారు.



# ఏం చేసుకుంటారో, చేసుకోండి వడ్లు దించం

❑ మమత రైస్ మిల్ యజమాని రైతులపై ఆగ్రహం ❑ మమత రైస్ మిల్లు ముందు రైతుల ఆందోళన
❑ సంఘటన స్థలానికి చేరుకున్న,ఎస్సై చంద్రకుమార్ ❑ ఆందోళన విరమించిన పోలీసులు





**సుల్తానాబాద్,మే 14(జనంసాక్షి) :**
జిల్లా కలెక్టర్ మాకు న్యాయం చేయాలని ఎలిగేడు మండల రైతులు మమత రైస్ మిల్లు వద్ద ఆందోళన చేపట్టారు. తమ వడ్లు దించుకోవాలంటే, రెండు రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ధాన్యం దించడం లేదని, ఏం చేసుకుంటారో చేసుకో అంటూ రైస్ మిల్లు యాజమాన్యం తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని కాట్నపల్లి శివారులో గల మమత రైస్ మిల్లు రాజీవ్ రహదారి ముందు రైతులు తమ యొక్క వరి ధాన్యం ట్రాక్టర్లతో రాజీవ్ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకు మమత రైస్ మిల్లు కు వడ్లు కేటాయించారని, రెండు రోజులు గడుస్తున్నా, ఇంతవరకు మా యొక్క వడ్లను రైస్ మిల్లు యజమాని దించడం లేదని, అడుగుతే హమాలి లేరంటూ, తమ యొక్క రైస్ మిల్లులో బియ్యాన్ని లోడ్ చేసి పంపిస్తున్నారని వాపోయారు, మీ వడ్లకేం తొందర మెల్లగా దించుతాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో రైతులు రాజీవ్ రహదారిపై తమ ట్రాక్టర్లతో రోడ్డుకు అడ్డంగా పెట్టి ఆందోళనకు దిగారు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్సై చంద్రకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా ఇబ్బంది కలిగించవద్దని ఎస్సై చంద్రకుమార్ రైతులకు సూచించిన, వినకుండా ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేశారు.ఒకపక్క జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే విజయ రమణారావు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లు యజమానులు వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించినా, రైతులకు న్యాయం జరగటం లేదని అన్నారు. గత రెండు రోజులుగా రైస్ మిల్లు వద్ద ఇబ్బందులు పడుతున్నామని, మా బాధలు పట్టించుకునే నాధుడే లేడని ఎస్ఐ చంద్రకుమార్ ముందు వాపోయారు. జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు సమాచారం ఇచ్చిన రైస్ మిల్ యాజమాన్యం స్పందించలేదని ఆరోపించారు. తీవ్ర ఎండాకాలం కావడంతో ఒకపక్క వర్షం భయం, మరో పక్క వడ్లు దించుకోమని రైస్ మిల్లు యాజమాన్యం హుకుం జారీ చేస్తున్నా, మా యొక్క వడ్లను వేరొక రైస్ మిల్లుకు అలాట్, చేయాలని వేడుకున్నా, సంబంధిత అధికారులు రైస్ మిల్లు యాజమాన్యం స్పందించలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని త్వరితగతిన కేటాయించిన రైస్ మిల్లు యజమానులు దించుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దాదాపు గంటసేపు రాస్తారోకో చేయడంతో ఎండాకాలం కావడంతో రాజీవ్ రహదారి వెంట ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసహనం వ్యక్తం చేశారు. ఎస్సై చంద్రకుమార్, చొరవ తీసుకొని రైస్ మిల్ యాజమాన్యంతో, మాట్లాడి రైతుల ధాన్యాన్ని దించుకోవాలని సూచించడంతో రైతులు శాంతించారు. కాగా కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు కేటాయించిన వడ్లను దించుకోవడానికి రైస్ మిల్లుల యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పలువురు రైతులు ప్రజలు కోరుతున్నారు.

## వడ దెబ్బతో మాజీ సర్పంచ్ కొండ భూమయ్య యాదవ్ మృతి



**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట ( గొల్లపల్లి) గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కొండ భూమయ్య యాదవ్ .(55) సం!! లు వడ దెబ్బతో మృతి చెందాడు. గత 15 రోజుల కింద భార్య రాధ కూడా మరణించింది. తల్లిదండ్రులు ఇద్దరు 15 రోజులలో మృతిచెందగా అటు తల్లి మరణం, ఇటు తండ్రి మరణం తో కుమారులు రాము -లక్ష్మణ్, కూతురు శిరీష అల్లుడు వెంకటేష్ రోదన తో పలువురు కంట తడి పెట్టారు. భూమయ్య మరణ వార్త విని బంధువులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. డప్పు కళాకారుల,నృత్యంతో అట్ట హాసంగా అంతక్రియలు నిర్వహించారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని పేద కుటుంబం కావున ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సహాయం అందించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం





**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :**
టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అన్ని యూనిట్ల ఎన్నికలు మరియు జిల్లా ఎన్నికలు జరిగి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వరుసగా నాలుగవ సారి టీఎన్జీఓ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ మరియు మొదటి సారిగా కార్యదర్శిగా ఎన్నికైన అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు మన పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛం, ఫలాల బుట్టను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో పాటు, స్వప్న, సౌమ్య, శిల్ప, స్వప్న, భాగ్యమ్మ, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, మహేందర్ రెడ్డి, రాజశేఖర్, నిశాంత్, రాజిరెడ్డి, శివ, రామచంద్రం, ప్రచేతన్ లు పాల్గొన్నారు.

**- కలెక్టర్ ని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం :**
టీఎన్జీఓ సంఘం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ వారి కార్యదర్శిగా అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా గురువారం జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీహర్ష ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుసగా నాలుగవ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ ని ప్రత్యేకంగా అభినందించి, వారి కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి తో సహా వారి కార్యవర్గాన్ని పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో స్వప్న. సౌమ్య, శిల్ప, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, ప్రవీణ్, ప్రకాష్ లు పాల్గొన్నారు. తదుపరి జిల్లా పరిపాలన అధికారి శ్రీ ప్రకాష్ ని కలిసి సన్మానించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- ఒకటవ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు ఎస్సి విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

**- మే 29 లోపు కలెక్టరేట్ లోని షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి**



**పెద్దపల్లి,మే 14(జనంసాక్షి) :**
2026-27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంట్ పబ్లిక్ స్కూల్ లో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు మే 29 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు 2019 జూన్ 1 నుండి 2020 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, 1పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటెస్టడ్ చేసిన మే 29 సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని,జూన్ 1న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని,ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు

**- బి గ్రేడ్ కింద ఎలా కొనుగోలు చేస్తారు- రైతు కళ్ళలో కన్నీరు అంతా మంచిది కాదు**

**- కామన్ బి గ్రేడ్ క్రింద 20 రూపాయల నష్టం - అధికారులు ఏ గ్రేడ్ బి గ్రేడ్ గుర్తించాలి**

**- ఏ ఐ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ధ్వజం**



**సుల్తానాబాద్,మే 14(జనంసాక్షి) :**
రైతులు ఎంతో శ్రమపడి ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చి, కొనుగోలు కేంద్రాలలో పోస్తే, సంబంధిత అధికారులు ఏ గ్రేడ్ బి గ్రేడ్ గా సెలెక్ట్ చేయాల్సింది పోయి,అన్ని బి గ్రేడ్ కింద తీసుకోవడంతో రైతులు 20 రూపాయలు నష్టపోతున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు కన్నీరు కార్చే విధంగా చూడవద్దని హితవు పలికారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ కు 2389, బి గ్రేడ్ కు 2369 గా మార్కెట్ రేటు నిర్ణయించగా, రైతులు తీసుకువచ్చిన ఏ బి గ్రేడ్ ధాన్యాన్ని ఒకే బి గ్రేడ్ కింద నమోదు చేసి, సిండికేట్ గా ఏర్పడడం ఎంతవరకు సమంజసం అని కడారి సునీల్ ప్రశ్నించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద కన్నీరు కారుస్తున్నారని, తమ యొక్క ధాన్యం కాంట అయితే చాలునని దేవునికి మొక్కుతున్నారన్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని, రైతు గోస తగులుతుందని తెలిపారు. హమాలీ చార్జీలు కూడా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు కూడా రైతులను పట్టించుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రాపు పంటలు బాగా పండాయి అన్న ఆనందం రైతుల్లో ఏమాత్రం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ బి గ్రేడ్ నమోదు చేసి ,రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కడారి సునీల్ హెచ్చరించారు.

## సుల్తానాబాద్ నూతన సిఐ రంజిత్ రావుకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,మే 14(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన పొ న్నమనేని రంజిత్ రావును గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సుద్దాల సర్పంచ్ ఓజ్జా సంపత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, మాజీ సర్పంచ్ బోయిని రాజమల్లయ్య తదితరులు సిఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతలను పరిరక్షించడంలో, ప్రజలకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ముఖ్యంగా అసంఘటిత కార్యకలాపాలపై దృష్టి సారించాలని, యువత పెడదోవ పట్టకుండా, గంజాయి వంటి మత్తు పదార్థాలపై కొరడా జులిపించాలని కోరారు. మహిళలకు విద్యార్థినులకు భద్రత కల్పించాలన్నారు.

## భూపతిపూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయం,లో ఇంగ్లీష్ మీడియం ఆరవ తరగతి అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం: స్పెషల్ ఆఫీసర్ స్వప్న.



సుల్తానాబాద్,14 (జనం సాక్షి): మండలంలోని భూపతిపూర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను సంబంధించి ఆరవ తరగతి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు, స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థినిలు ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియం లో హాస్టల్ తో పాటు అడ్మిషన్ పొందుటకు భూపతిపూర్ లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలకు వచ్చి నేరుగా అడ్మిషన్లు తీసుకోగలరని స్పెషల్ ఆఫీసర్ ఎం స్వప్న సూచించారు.



## సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు అల్పాహారం పండ్లు పంపిణీ

**రుద్రంగి మే 14 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులకు అక్కనపల్లి శ్రీనివాస్ అల్పాహారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడాల్లో పాల్గొని మానసికంగా శారీరకంగా ఉత్సాహంగా ఉండాలని కోరారు. క్రీడాల్లో చురుగ్గా పాల్గొని మంచి గుర్తింపు సాధించలని సూచించారు,కోచ్ అక్కినపెల్లి దేవయ్య, సీనియర్ క్రీడాకారులు,గుగ్గిళ్ల తిరుపతి, ,సుంచు అనిల్,సింగరపు గంగరాజం,గసికంటి అరుణ్, పండుగ గంగాధర్,పాల్గొన్నారు.

## వీణవంక లో కె సి ఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిజెపి పార్టీ మండల నాయకులు



**వీణవంక మే 14 (జనంసాక్షి)**
వీణవంక మండల కేంద్రంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ తో కూడిన వాల్ పోస్ట రు లు గురువారం ఉదయం వీణవంక మండల కేంద్రంలో వెలిశాయి. పోస్టర్లు వేలసిన సమాచారం తెలుసుకున్న మండల బిజెపి నేతలు గోడల పై ఉన్న భగీరథ పోస్టర్లను తొలగించి,దీనికి నిరసనగా కె సి ఆర్ దిష్టి బొమ్మ ను వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ ఆవరణలోదిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సమాచారమందుకొన్న స్థానిక పోలీసులు బిజెపి నేతలను అదుపులోకి తీసుకొని విచారించి వదిలి పెట్టినట్లు ఎ ఎస్ ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## వీణవంక మండలంలో ఇసుక రీచ్ లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

**వీణవంక మే14 (జనం సాక్షి)**
వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి,కోర్కల్,కొండపాక గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్ లను గురువారం భూగర్భ,గనుల అధికారులు పి.వెంకట్ రెడ్డి,హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు,మండల తహసిల్దార్ డి.రాజమల్లు లతో కలిపి అడిషనల్ కలెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రీచ్ ల నుండి ట్రాక్టర్ల ద్వారా మన ఇసుక మన వాహనం ద్వారా హుజురాబాద్ ప్రాంత ప్రజల గృహనిర్మాల కోసం సరపరా చేసేందుకు పరిశీలించినట్లు వీణవంక తహశీల్దార్ తెలిపారు.





## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**పెద్ద కొడప్గల్ మే 14 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురువారం దాన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ విజయ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ షేక్ జబ్బర్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాలూర బడిబాట

**బోధన్, మే 14 ( జనంసాక్షి )**
సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి పద్మజ పాల్గొని 10వ తరగతిలో అత్యధిక మార్పులు పొందినటువంటి విద్యార్థులకు సన్మానించారు . ఆరు, ఏడు, తొమ్మిది తరగతులలో క్లాస్ ఫస్ట్ మరియు హాజరు శాతం అధికంగా ఉన్న పిల్లలను సన్మానించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు శ్రీమతి రాజీవ్ మంజూష ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య డిజిటల్ బోధన కంప్యూటర్ ల్యాబ్ ఐఎఫ్పి ప్యానెల్ మరియు అగ్రి వెకేషనల్ ఐటి వెకేషన్ విద్య అందించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరియు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సుధారాణి, స్వామి,అబ్బయ్య, సాయిలు, సంగీతరావు, సంతోష్ యాదవ్, రాజకుమార్,లక్ష్మి, విజయలక్ష్మి, జ్యోత్స్న, వనజ, తదితరులు పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల భీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ కుమార్తె సుదీప పాము కాటుకు గురై కమాన్ పూర్ మండల కేంద్రంలోని జీవన రేఖ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అలాగే కమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ శాలపల్లె లో మల్యాల నర్సయ్య గౌడ్ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.

## నేషనల్ హై వే లో భాగంగా ఎడపల్లి, జాన్కంపేట్ గ్రామాలలో కబ్జాల తొలగింపు

**ఎడపల్లి, మే 14 ( జనంసాక్షి ) :**
నేషనల్ హై వే పనుల్లో భాగంగా గురువారం ఎడపల్లి, జాన్కంపేట్ గ్రామాలలో రోడ్డుకు ఇరువైపుల గల కబ్జాలను తొలగించారు. ఈ మేరకు బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు అధ్వర్యంలో ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ, పోలీస్ సిబ్బందితో కలసి కబ్జాలను తొలగించారు. బోధన్ - నిజామాబాద్ రహదారి పనులలో భాగంగా ముందుగా రోడ్డుకు ఇరువైపుల గల కబ్జాలను తొలగించినట్లు హైవే ఏఈ సతీష్ తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాట పిటీఎం సమావేశంలో సర్పంచ్ కొంకట మౌనిక వెల్లడి

**చిగురుమామిడి మే14 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందుతుందని బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక చక్రధరి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని బొమ్మనపల్లిలో గురువారం బడిబాట పి,టీ,ఎం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,వార్డు మెంబర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి ప్రభుత్వ పాఠశాలలో 100శాతం విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు శాతం పెంచుటకు ఉమ్మడి నిర్ణయం తీసుకోవడం జరిగింధన్నారు.దీనిలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గంతోపాటు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రైవేటు శాలల్లో చేర్పించడం మానేసి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి పేర్కొన్నారు.పదవ తరగతిలో మంచి ఫలితాలు 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే చక్కటి ఫలితాలు తీసుకురావడానికి విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.ఆగస్టు 15న ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రైజ్ మనీ కూడా ఇస్తామని సర్పంచ్ మౌనిక,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు,ఉపాధ్యాయులు జ్యోత్స్న, రమాదేవి, కవిత, షర్మిల, జ్యోతి,శంకర్,శ్యామయ్య, చంద్రశేఖర్, విక్రమ్, రాజేశ్వర్ రెడ్డి, సుజాత, బాలరెడ్డి, కిరణ్ రెడ్డి, అరుణ, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య - మండల విద్యాధికారి రామకృష్ణ

**రుద్రంగి మే 14 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల పరిధిలో గురువారం ప్రభుత్వ పాఠశాలలలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం,డిజిటల్ బోధన వంటి సౌకర్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది గ్రామాల్లో ప్రచార ర్యాలీలు నిర్వహించి, పాఠశాలలో చేరని పిల్లలను గుర్తించి వారికి సమీప ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించేందుకు చర్యలు చేపట్టారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు.బడిబాట కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చేరి విద్యను అభ్యసించాలనే సంకల్పంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ

**ఇల్లంతకుంట మే 14(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలంలోని బోటి మీద పల్లె గ్రామ సర్పంచ్ శివాని సుమన్ దంపతుల కుమారుడు ఇటీవల వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాదులోని ఎల్బీనగర్ లోని కామినేని ఆసుపత్రిలో ఐసీయూ లో చికిత్స పొందుతున్న సర్పంచ్ కుమారుడు 7 సంవత్సరాల బాబును కలిసిపరామర్శించారు. అనంతరం సర్పంచ్ దంపతులకు ఎమ్మెల్యే మనోధైర్యకల్పించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆదుకుంటామని, అధైర్య పడద్దని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలుగందుల ప్రసాద్, తోపాటుగా తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఈఓ

### ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి: ఎంఈఓ

**పెద్ద కొడప్గల్ మే 14 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని పెద్ద కొడప్గల్ మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారం, ఉచితంగా దుస్తువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ భాను బేగం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయ బృందం, తదితరులు ఉన్నారు.



## పేదల కల సాకరానికి ప్రజా ప్రభుత్వ సహకారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ మే 14 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్వాహకులు జగిన పెల్లి అమృతమ్మ గూడు లేని పేదలు ఉండకూడదన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి. మాట్లాడుతూ.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో అర్హులందరికీ ఇండ్ల పంపిణి చేయనున్నట్లు వెల్లడి.నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడి.నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులకు కెకే మహేందర్ రెడ్డి గారి చిరు కానుక నూతన పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్ రెడ్డి, కొప్పు రమేష్,యారటి కర్ణాకర్,దుబ్బాక రాజు,శీల ప్రశాంత్,గూడూరు బాబు, బండారి సాయి, నల్లబుచ్చయ్య, ముక్కనర్సింలు, గణేష్,అనిల్,దిలీప్,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.






## బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూబోధన్ పట్టణంలో పివోడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన

**బోధన్, మే 14 ( జనంసాక్షి ) :**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ పై పోక్సో కేసు ఎఫ్ఐఆర్ అయినప్పటికీ అరెస్టు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురువారం బోధన్ పట్టణంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు బి. నాగమణి మాట్లాడుతూ, బండి సాయి భగీరథ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు అయినందునే ఆయనను ఇప్పటివరకు అరెస్టు చేయలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగము ప్రకారము ఎవరికైనా ఒకే రకమైన న్యాయం జరగాలని కానీ ఈ కేసులో అలా జరగకుండా బండి సంజయ్ తన కుమారుడు మోసం చేసినటువంటి 17 సంవత్సరాల మైనర్ బాలిక కుటుంబానికి నష్టం చేయుటకు కుట్రలు చేస్తున్నారని బి. నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ తన కేంద్ర మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని లేకుంటే ప్రభుత్వమే వెంటనే ఆయనను భర్త చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బీపాషా బేగం, కళావతి, లక్ష్మి, సాయవ్వ, రెహానా బేగం, శోభ, సుగుణ, రాణి, గంగామణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




## కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

**మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను అభివృద్ధి చేసేందుకు తన శాయ శక్తుల కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి కళాశాలలో జరిగిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ఐ టీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికే నిధులు కేటాయించారని, మంత్రి సహాయ సహకారాలతో కళాశాలను మరింతగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఇంత అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్న ఈ కళాశాల విద్యార్థిని ప్రభుత్వ కళాశాలలో జిల్లాలో మొదటి స్థానం సాధించడం అభినంద నీయమన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ కళాశాలలో చదివే బదులు అదే స్థాయిలో విద్యనందిస్తున్న ప్రభుత్వ సంస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ, అధ్యాపకులు రావుల తిరుమల్, శశాంక్ , శ్రీదేవి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, సబిత, మౌనిక, సిబ్బంది బియ్యబాని, అనసూయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి, మే 14 (జనంసాక్షి) :**

రాజంపేట మండలంలో నిర్వహిస్తున్న సెన్సస్?2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఎటువంటి కుటుంబం మిగలకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి సహకారం పొందాలని తెలిపారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అధికారులు నిర్దేశిత గడువులోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు సన్న రకాలను సాగుచేసి ప్రభుత్వ బోనసును పొందాలి

**రుద్రంగి మే 14 (జనంసాక్షి)**



రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు సన్న రకాలను సాగు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనస్ క్వింటాలకు ఐదు వందల రూపాయలు అదనంగా పొందవచ్చు అని తెలిపారు. సన్న రకాలలో ఆర్ఎన్ఆర్-15048 కేఎన్ఎమ్-1638 వంటి సన్న రకాలను సాగు చేయాలని తెలిపారు. పంటల సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. పచ్చిరొట్ట పైర్ల సాగుతో నేల సారాన్ని పెంపొందించవచ్చని అందుకోసం జనుము,జీలుగ, పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైరు లను సాగు చేయాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువులు పురుగు మందులను విచక్షణ రహితంగా వాడరాదని దీని ద్వారా నేల,నీరు కలిసితమై దుష్పరిణామాలు సంభవిస్తాయన్నారు. మొక్కజొన్న, ప్రతి పంటలలో ట్రైకోడెర్మా పశువుల ఎరువులో కలిపి నెలలో వేసుకోవాలని, తద్వారా నేల నుండి వచ్చే మొక్కల వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మానాల గ్రామ సర్పంచ్ బి. శంకర్ గౌడ్, కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు మరియు కళాశాల విద్యార్థులు మనీష్,శివసాయి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట

**ఎడపల్లి, మే 14 ( జనంసాక్షి ) :**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో నాల్గవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ర్యాలీ, తల్లిదండ్రుల సమావేశం, పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులను ఎడపల్లి ఉప సర్పంచ్ మచ్చూర్ గంగాధర్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్, ఉప సర్పంచ్ మచ్చూర్ గంగాధర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పోల రాధ, అల్లడి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉప్లూర్ లో బడి బాట కార్యక్రమము



**కమ్మర్పల్లి మే 14(జనంసాక్షి)**

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గురువారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుందుల శైలేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకై అనేక రకాలైనటువంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నందున విద్యార్థులు ఆ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నీ ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభావంతులైన వారని వారి సంర క్షణలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న ఉపాధ్యాయులు శ్రీ మల్ల దేవన్న, సల్లూరి కిషన్ గౌడ్,రాజేందర్,శ్రీను ఉపాధ్యాయ బృందం, వార్డ్ సభ్యులు సురేష్,నాయకులు మారుపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదీ:డిఆర్డివో సాయన్న

**ఎడపల్లి, మే 14 ( జనంసాక్షి ) :**



ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని డిఆర్డివో సాయన్న స్పష్టం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, విద్యా వారోత్సవాలు సంద ర్భంగా జాన్కంపేట్ జిల్లా పరిషత్ పాఠశాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రభుత్వ పాఠశాలల ద్వారానే మేమందరం ఉన్నత చదువులు చదివి ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. కాబట్టి గ్రామ పెద్దలు అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకొని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని కాబట్టి బడుగు బలహీన వర్గాల పిల్లలందరూ కూడా విద్య ద్వారా ఉన్నత స్థాయిలకు ఎదిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలను ఉపయోగించుకుని వాటి పరిపుష్టికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోన్స్, జాన్కంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా సువీన్ యాదవ్ నియామకం

**బోయిన్‌పల్లి మే 14 (జనంసాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొమ్మనబోయిన సువీన్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడుబి ఎం ఎల్ సి బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకంపై సువీన్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు ఎం ఎల్ సి బి మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

# కాలేజీ అభివృద్ధికి 'దోస్త్' కావాలి : తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ పిలుపు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగవ రోజు తల్లిదండ్రులు. ఉపాధ్యాయుల సమావేశం పాల్గొన్న సర్పంచ్ మల్లు గారి పద్మ, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి,

**గంభీరావుపేట మే 14 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "విద్యా వారోత్సవాలలో " నాలుగవ రోజులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ హాజరయ్యారు ఈ సమావేశాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో ఉన్న సమస్యల గురించి విద్యార్థుల యొక్క హాజరు వివరాల గురించి, కళాశాలలో ఉన్న ప్రత్యేకమైన వసతుల గురించి తెలుపుతూ, ఈ కళాశాలలో " బి ఎస్ ఎఫ్ ఐ" కోర్సులో చేరినట్లయితే కోర్సు పూర్తయిన మూడు సంవత్సరాలలో వారికి తప్పని సరిగా ఉద్యోగం లభించే అవకాశం ఉందని, తెలుపుతూ "దోస్త్" ద్వారా మా కళాశాలలో ఉన్న కోర్సులలో విద్యార్థులను చేర్పించుటలో తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించి కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేటట్లుగా తల్లిదండ్రులు సహకారం అందించినట్లయితే ఈ కళాశాల ఎక్కువ అభివృద్ధి చెంది అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కాలేజీకి పంపడానికి చుట్టుప్రక్కల లో ఉన్న



గ్రామాల పిల్లలు ఈ కాలేజీకి రావడానికి లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్న బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులు ఎక్కువమంది కాలేజీకి వచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ దృష్టికి తల్లిదండ్రులు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో అదనంగా ఒక హార్వెస్ట్ ఫిట్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ గ్రామ సర్పం చ్ పద్మ దృష్టికి తీసుకురావడం జరిగింది. హార్వెస్ట్ ఫిట్ నిర్మాణానికి సహకరిస్తామని గ్రామ సర్పంచి పద్మ హామీ ఇస్తూ, అదేవిధంగా లింగన్నపేట గంభీ రావుపేట మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయడానికి పై అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి బ్రిడ్జి నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేటట్లు చేస్తానని ఈ సమావేశంలో హామీ ఇచ్చారు. విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రెసిడెంట్ శంకర్ సిహెచ్ రవి , బ్రహ్మాచారి,సంధ్య, సతీషు, ఉదయ్, సంపత్, మాటిన్ తదితర పూర్వ విద్యార్థులకు శాలువతో సన్మాన చేయడం జరిగింది. పోస్టర్ను కళాశాల ప్రిన్సిపల్, గ్రామ సర్పంచ్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, పాక ధర్మపురి,కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఆదివిష్ణువు, కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్ కె.వి. బిక్షమయ్య,మనోహర్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శంకర్ తదితరఎ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



# భిక్కనూరు లో ఘనంగా"బడి బాట"కార్యక్రమం

## తల్లిదండ్రుల సమావేశం-మెరిట్ విద్యార్థుల సన్మానం - ర్యాలీ నిర్వహణ

**భిక్కనూరు మే14 (జనం సాక్షి మండల ప్రతినిధి)**
"99" రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భిక్కనూరు మండల కేంద్రంలోని పి.యం.శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో గురువారం తల్లిదండ్రుల సమావేశం, బడిబాట ర్యాలీ,పదవ తరగతి మెరిట్ విద్యార్థులల ప్రశంసా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి బల్యాల రేఖా సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాయని,పేద,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు.
మండల విద్యాధికారి శ్రీ రాజగంగారెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన ఉత్తీర్ణత శాతం ,విద్యార్థుల ప్రతిభ, పాఠశాలల్లో అమలవుతున్న విద్యా సంస్కరణ లను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మాధ్యమం, డిజిటల్ తరగతులు,ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం స్కాలర్‌షిప్‌లు వంటి అనేక సదుపాయాలు విద్యార్థులకు అందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన ఎస్.ఎస్.సీ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి మెరిట్ విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా అభినందించారు. అనంతరం నిర్వహించిన బడిబాట ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత,విద్యార్థుల నమోదు, విద్యాహక్కు,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ప్రసంగించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్,వార్డు సభ్యురాలు సుజాత, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయులు, ఎం,ఆర్సీసిబ్బంది సంపత్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ సునీత,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామంలో సోలార్ లైట్స్ అమర్చిన పంచాయతీ పాలక వర్గం

**ఇల్లంతకుంట మే14 (జనంసాక్షి)**
ఇల్లంతకుంట మండలం చిక్కుడువానిపల్లె గ్రామంలో 15 సోలార్ లైట్స్ గ్రామ పంచాయతీ అధ్యర్యంలో గ్రామ కూడల్లో అమర్చడం జరిగిందని సర్పంచ్ చింతమడక కళ్యాణ్ ఉపసర్పంచ్ పాలక వర్గం పేర్కొన్నారు.

# చైర్ పర్సన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ

**కామారెడ్డి ప్రతినిధి, మే 14 (జనంసాక్షి)**
హైదరాబాద్ లోని ఇటీవలే తెలంగాణ గొర్రెలు మరియు మేకల సహకార సమాఖ్య చైర్ పర్సన్ గా నియమించిన సరిత తిరుపతయ్యను తెలంగాణ గొర్రెల మేకల సహకార సమస్య కార్యాలయంలోని హైదరాబాద్ లోని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినా ×కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా×, ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్ పిడుగు మమతా ఉన్నారు.





# భిక్కనూరులో ఉచిత హెచ్.పీ.వీ వ్యాక్సిన్ కార్యక్రమం కొనసాగింపు

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు బాలికలు టీకా తీసుకోవాలని వైద్యుల సూచన

**భిక్కనూరు మే 14 (జనం సాక్షి మండల ప్రతినిధి)**
మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పూర్తి కాని బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం భారత ప్రభుత్వం అందిస్తున్న క్వాడ్రివాలెంట్ హెచ్.పీ.వీ టీకా ఉచిత కార్యక్రమాన్ని భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ యేమిమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన సర్వే ప్రకారం మొత్తం 354 మంది బాలికలను అర్హులుగా గుర్తించామని చెప్పారు. అందులో ఇప్పటివరకు 175 మంది బాలికలకు హెచ్.పీ.వీ టీకా అందించినట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిన అర్హులైన బాలికలు కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీకా తీసుకోవాలని సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్.పీ.వీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న డాక్టర్ యెమిమా,తల్లిదండ్రులు టీకాపై ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది కలిసి గ్రామాల్లో అవగాహన కల్పించి బాలికలను టీకా తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్ ,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముషీర్ నగర్ లో మహిళ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**సిరికొండ, మే 14 (జనంసాక్షి):**



నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళ భవనం (వీవో బిల్డింగ్) నిర్మాణ పనులకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారు. గ్రామ మహిళల అభివృద్ధి, సమావేశాలు మరియు స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముసినగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ధెగవత్ మోహన్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్, తండా సర్పంచ్ శోభ జీవన్, గడ్డమీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్, సర్పంచ్ సంతోష్, మోజిరాం, గడ్కోల్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ ధోని మోహన్, ఉప సర్పంచ్ లైనా శ్రీకాంత్, రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బంజారా నాయకులు మాలవత్ సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ నౌశీలాల్, మాజీ సర్పంచ్ భూసా దేవరాజ్, ఆకుల జగన్, సన్నీ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.